క్లుప్తంగా

మేరు సంఘం కమిటీ ఎన్నిక


శేషయ్య

మోత్కూరు : మండల కేంద్రంలో మేరు సంఘం సభ్యుల సమావేశాన్ని మంగళవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేరు సంఘం పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొల్కం శేషయ్య, ప్రధాన కార్యదర్శిగా రేణుకుంట్ల రాము, ఉపాధ్యక్షుడిగా పొల్కం శివ, కోశాధికారిగా తాడూరి వేణు, కార్యదర్శిగా తాడూరి నరేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఇంటింటా మట్టి సేకరణ


మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కమఠంగూడెంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు మంగళవారం ఇంటింటా మట్టి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పాండు, కిసాన్‌మోర్చా రాష్ట్ర నాయకుడు గుంటుపల్లి సత్యం, మండల కో ఆర్డినేటర్ సంతోష్ కుమార్, భాను, అరుణ్, గోపాల్, ఉపేందర్, బాలకృష్ణ, లాస్య పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను స్మరించుకోవాలి

బొమ్మలరామారం : స్వాతంత్ర్య పోరాటంలో అమరుల త్యాగాలను స్మరించుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో మంగళవారం చేపట్టిన మట్టి సేకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం నచీకటిమామిడి బూత్ అధ్యక్షుడు బొల్లు హేమంత్ సోదరుడు భార్గవ్ అనారోగ్యానికి గురికావడంతో రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు రంగారామాగౌడ్, తిరుమల కృష్ణ, బూడిద రాజుగౌడ్, మెగావత్ రాజ్‌కుమార్ నాయక్, శ్రీకాంత్‌నాయక్, నరేష్‌నాయక్, మహేష్, వినోద్‌నాయక్, గణేష్‌గౌడ్, జైహిందర్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, పరమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీ చేయాలి

భువనగిరి : లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులను ఎంపిక చేసి నెలల గడుస్తున్న పంపిణీ చేయడం లేదన్నారు. అనంతరం డీటీ మంజులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గుండెబోయిన పవన్ కళ్యాణ్, హీరేకార్ హరికాంత్, నవీన్‌కుమార్, అంజనేయులు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా క్లినిక్ పరిశీలన

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా క్లినిక్‌ను ఎంపీపీ గుత్త ఉమాదేవి మంగళవారం పరిశీలించారు. ఆమె వెంట పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వారోత్సవాలను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం జరిగిన సీపీఎం మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగదేవి సైదులు, నాయకులు చీరిక సంజీవరెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, రాగీరు కిష్టయ్య, పల్లె మధుకృష్ణ, కొండె శ్రీశైలం, పొట్ట శ్రీను, నందీశ్వర్, బోయ యాదయ్య పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి లేదు

ఆత్మకూరు(ఎం): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని ఎస్‌ఐ దొమ్మేటి నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ అవరణలో జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రేమలత, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు తొలగించాలని వినతి

చౌటుప్పల్ : వీధుల్లో ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని కోరుతూ విద్యానగర్‌కాలనీవాసులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మండలోజు సుభాష్‌చారి, వర్తక సంఘం అధ్యక్షుడు వీసం చంద్రారెడ్డి, కిరాణం అసోసియేషన్ అధ్యక్షుడు ఢిల్లీ శంకర్‌రెడ్డి, ప్రతినిధులు అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, ముటుకుల్లోజు ప్రభాకర్‌చారి, భిక్షం, రాజు, సూర్యనారాయణ, పాలకూర్ల రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అతిథులొస్తే అవస్థలే!

- ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో సౌకర్యాలు కరువు
- బిల్లులు చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిపివేత
- సిబ్బంది లేకపోవడంతో అపరిశుభ్రంగా భవన పరిసరాలు

బీబీనగర్: మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం అధ్వానంగా తయారైంది. కనీస నిర్వహణ లేకపోవడంతో ఈ అతిథి గృహం నిరుపయోగంగా మారుతుంది. అతిథి గృహం చుట్టూ చెత్తాచెదారం, నీటి కొరత, విద్యుత్ సరఫరాకు అంతరాయం వంటి సమస్యలు ఉన్నాయి. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో పర్యాటకులు దానిని వినియోగిస్తున్నారు. కనీస వసతులు లేకపోవడంతో అతిథి గృహానికి వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత..

ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో ఉన్న రహదారి బంగ్లాకు సంబంధించి విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. పది నెలలుగా భవనంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో భవనం అంధకారంగా మారింది. రహదారి బంగ్లాకు పక్కనే గల పీహెచ్‌సీ భవనానికి సంబంధించిన మీటర్ నుంచి అప్పుడప్పుడు కనెక్షన్‌ను పెట్టకుని కాలం వెల్లదీస్తున్నారు.


ఆర్‌అండ్‌బీ అతిథి గృహం

సిబ్బంది లేక ఇబ్బందులు

రహదారి బంగ్లాలోని రెగ్యులర్‌గా ఉండాల్సిన వాచ్‌మెన్, స్వీపర్ పోస్టులు ఖాళీ ఉండడంతో భవన నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రస్తుతం ఇన్‌చార్జ్ సిబ్బంది ఒకరిని నియమించగా తన విధులను నిర్వహించుకుని ఇక్కడ భవనంలో అందుబాటులో ఉండడానికి కష్టతరంగా మారుతుంది. ఎప్పుడు చూసిన భవనం తాళం వేసి ఉండడం తో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు స్వీపర్ లేకపోవడంతో భవన పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అతిథి గృహంలో కనీస సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రజలకు సత్వర సేవలు అందించడమే లక్ష్యం

రామన్నపేట : పరిపాలనా సౌలభ్యం.. ప్రజలకు సత్వర సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. రూ .10లక్షలతో వడ్డెరవాడలో నిర్మించనున్న కమ్యూనిటీహాలు భవనాలకు శంకుస్థాపన చేశారు. రూ 8.50కోట్లతో జరుగుతున్న చిట్యాల–భువనగిరిరోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలను దగ్గర చేసేందుకు కొత్తజిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీలు, రెవెన్యూ డివిజన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నియోజకవర్గ కేంద్రమైన రామన్నపేటకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, పీఆర్‌డీఈ బాలచందర్, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, సర్పంచ్‌లు గుత్తా నర్సింహ రెడ్డి, ఎడ్ల మహేందర్‌రెడ్డి, రేఖ యాదయ్య, ముత్యాల సుజాత, కోళ్ల స్వామి, ఉప్పు ప్రకాష్, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, ఎండీ ఆమేర్, ఉపసర్పంచ్ కిషన్, మందడి ఉదయ్‌రెడ్డి, మల్లేశం, పున్న జగన్మోహన్, దయాకర్, రాములు, సాయి, రామిని రమేష్ పాల్గొన్నారు.


రామన్నపేట: పీఆర్ డీఈకి బాధ్యతలు అప్పగిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

యాదగిరిగుట్ట రూరల్ : కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసాను సీఎం కేసీఆర్ కల్పిస్తున్నారని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సైదాపురం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నిరుపేద ఆడబిడ్డల కుటుంబాల్లో ఈ పథకం వెలుగులు నింపుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, తహసీల్దార్ వైటీ వెంకటేశ్వర్లు, డీటీ నర్సింగరావు, బీర్ల మహేష్, మల్లేష్, కవిడె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

మహిళల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ: మహిళల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా క్లినిక్‌ను కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య మహిళా క్లినిక్ సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్న మహిళా వైద్యాధికారుల అందుబాటులో ఉంటారన్నారు. 8 రకాల ఉచిత వైద్య పరీక్షలతో పాటు చికిత్స అందజేస్తారన్నారు. ఈ కేంద్రాలపై ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకునే విధంగా చూడాలన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాల్లో మెరుగైన సేవలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కేంద్రాల్లో మహిళలు వైద్య పరీక్షలు చేయించుకోగానే వారిపేరు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని, వైద్య పరీక్షల రిపోర్టును మహిళలకు వెంటనే ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ కేంద్రాల్లో 57 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాలనర్సింహ, రైతుబంధు సమితి మండల కన్వీనర్ పనుమటి మమత, ఏపీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ బోళ్ల లలిత, ఎంపీటీసీ పల్సం రమేష్, సుమన్‌కల్యాణ్, డాక్టర్ జ్యోతి, సీడీపీఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.


వలిగొండ : మహిళా ఆరోగ్య క్లినిక్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట

భూదాన్‌పోచంపల్లి : ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. ఎయిమ్స్ ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, బందారపు సుమలత లక్ష్మణ్, జిల్లా లెప్రసీ అధికారి పాపారావు, మండల వైద్యాధికారి డాక్టర్ యాదగిరి, ఎంపీడీఓ బాలశంకర్, కౌన్సిలర్ గుండు మధు, చిల్వేరు బాలనర్సింహ, డాక్టర్ శ్రీవాణి, నోడల్ ఆఫీసర్ నాగేశ్, సూపర్‌వైజర్లు రాజేశ్వరీ, అరుంధతి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం


మహిళా ఆరోగ్య క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వం మహిళల ఆరోగ్య రక్షణకు అధిక ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన మహిళా ఆర్యోగ క్లినిక్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం 10మందికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, అడిషనల్ డీఎంహెచ్‌ఓ, పీఓ యశోద, మండల వైద్యాధికారి జ్యోత్స్న రవీణ, చంద్రశేఖర్, ఎంపీటీసీ గాలయ్య, పావని, వసంతకుమారి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

సంస్థాన్ నారాయణపురం: మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యురాలు ఎర్రోళ్ల వసంత, వెంకటేశం, నాగరాజు ఉన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, కత్తుల లక్ష్మయ్య, లారీ భిక్షం ఉన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, కత్తుల లక్ష్మయ్య, లారీ భిక్షం ఉన్నారు.

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

భువనగిరి : అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీఐటీయూ నాయకులు కల్లూరి మల్లేశం అన్నారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకుమారి, నాయకులు సత్యలక్ష్మీ, శ్యామల, పద్మ, సరోజ, భాగ్య, శ్రీలత, భువనేశ్వరీ, జయమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.

రాజాపేట : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగుతుంది. కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు. మండలంలో పుట్టగూడెం రాజాపేటలో అంగన్‌వాడీ సెంటర్లకు వేసి ఉన్న తాళాలను సంబంధిత అధికారులు పగులగొట్టి అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిచినట్లు సమాచారం.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

తుర్కపల్లి : అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాస్‌యాదవ్, భాస్కర్‌నాయక్, సురేశ్‌నాయక్, వెంకటేశ్‌గౌడ్, పట్టునాయక్, సురేందర్‌నాయక్, వినోద్‌నాయక్, ఎల్లేశ్, నవీన్, కనకయ్య, చందు, కనకరాజు, ఆశోక్, సుమన్ పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న ప్రసాదం విష్ణు

భూదాన్‌పోచంపల్లి : అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు ప్రసాదం విష్ణు అన్నారు. మంగళవారం పట్టణకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన అంగన్‌వాడీల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీల కనీసవేతనాన్ని రూ.26వేలు, ఉద్యోగభద్రత, ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, సభ్యులు మంచాల మధు, అంగన్‌వాడీ టీచర్లు సునంద, రుక్మిణి, జంగమ్మ, వసంత, పారిజాత, మంజుల, అన్నపూర్ణ, స్వప్న, మణెమ్మ, సరిత, పద్మ, కల్యాణి, హేమలత, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో అంగన్ వాడీలు చేపట్టిన సమ్మెలో ఆయన మంగళవారం పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ర్యాకల శ్రీశైలం, సల్లూరి కుమార్, మంజుల, ప్రమీల,లక్ష్మి, రమాదేవి, సమీనా, మంజుల, కర్ణ, బూలీ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 18 నుంచి జరుగనున్న పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో శంకర్, శ్రీ నివాస్, లింగస్వామి, లక్ష్మి, జహంగీర్ పాల్గొన్నారు.

చాడ భాస్కర్ రెడ్డికి సన్మానం

తుర్కపల్లి : కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన చాడ భాస్కర్‌రెడ్డిని మంగళవారం యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నాయక్, బీసీసెల్ జిల్లా కార్యదర్శి పవన్‌రాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌యాదవ్, యూత్ ఉపాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, రమేశ్, వినాయక్, రామగోని వెంకటేశ్‌గౌడ్, ఎల్లేశ్, మల్లేశ్, మహేందర్, బాలరాజ్, నవీన్, భారత్ పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని దుర్గమ్మగుడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ వారు మాట్లాడుతూ ఆలేరు ప్రాంతానికి రావాల్సిన వంద పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీని యాదగిరిగుట్టకు తరలించడంలో ఆంతర్యం ఏమిటో.. తెలిపాలన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నగేష్, జనగాం ఉపేందర్‌రెడ్డి, వెంకటస్వామి, వీరేశం, చెక్క వెంకటేష్, రాచకొండ జనార్దన్, ఎక్బాల్, సలీం, జహంగీర్, సలీం, బందెల సుభాష్, చంద్రశేఖర్, సత్యం పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్ష నాయకులు

తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్టులదే


గోద యాదగిరి స్థూపం వద్ద నివాళులర్పించి మాట్లాడుతున్న కళ్లెం కృష్ణ

యాదగిరిగుట్ట : కమ్యూనిస్టులదే తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ అన్నారు. 75వ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం పట్టణంలో స్వాతంత్ర్య సమర యోధులు, దివంగత గోద యాదగిరి స్థూపం వద్ద నివాళులర్పించి, జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి జిల్లా జానకిరాములు, సహాయ కార్యదర్శులు పేరబోయిన మహేందర్, కల్లెపల్లి మహేందర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పెంటయ్య, మండల కార్యవర్గ సభ్యులు మూనుకుంట్ల నర్సమ్మ, రాజు, రాయగిరి బాలకిషన్, చందునాయక్, నర్సింహ, శ్రీను తదితరులున్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కట్కూరి దంతులు రాంచంద్రారెడ్డి, కమలాదేవి, గోరంట్ల రాంచంద్రారెడ్డి, ఆకవరం యాదగిరిరెడ్డి స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ చౌడబోయిన కనకయ్య, పరుశరాములు, తెడ్డు ఆంజనేయులు, స్వామి, ప్రవీణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారింగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మునుగోడు ఇన్‌చార్జ్ నెలకంటి సత్యం, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, గాలయ్య, శ్రీనివాస్, అంజయ్య, జంగయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని వినతి


చౌటుప్పల్ : వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

భువనగిరిటౌన్ : మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు మంగళవారం ఆ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం కమిషనర్ భట్టు నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, రామచందర్ కొండయ్య, కుమార్, రాజయ్య, నిర్మల, మాచర్ల నిర్మల, అంబాలి, జంగిటి నర్సమ్మ, కల్వకుర్తి పుష్ప పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మున్సిపల్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ జగన్నాథరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోదుల నర్సింహ, రవి, బుచ్చిరాములు, పాష, అంజయ్య పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరురూరల్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 22న ఇందిరా పార్క్ వద్ద కల్లుగీత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపిటి వెంకటేష్, మహేందర్, భిక్షం, కృష్ణ, రమేష్, తులసయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

యూత్ క్లబ్ అధ్యక్షుడిగా పాండు



భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని విజేత యూత్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుడ్డేటి పాండు, గౌరవ అధ్యక్షుడిగా గుర్రం కృష్ణ, ఉపాధ్యక్షుడిగా వలందాసు బాలకృష్ణ, ప్రధానకార్యదర్శిగా దోర్నాల సదానందం, సహాయకార్యదర్శిగా దునుక శ్రీకాంత్, కోశాధికారిగా భోగ నాగరాజు, క్రీడల కార్యదర్శిగా ఈపూరి హరీష్, సాంస్కృతిక కార్యదర్శిగా సీత జగదీశ్వర్, గౌరవ సలహాదారులుగా సీత కృష్ణ, నోముల పాండు, దోర్నాల గణేశ్, కార్యవర్గ సభ్యులుగా జగదీశ్వర్, దోర్నాల శ్రీనివాస్, ఈపూరి వెంకటేశం, మన్నం శేఖర్ ఎన్నికయ్యారు.

వైభవంగా శ్రీకృష్ణుడి పల్లకీ సేవ


పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

భువనగిరి : శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక,త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకృష్ణుడి పల్లకీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తుల కోలాటాల మధ్య పట్టణంలోని ప్రధాన రహదారితో పాటు పలు వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భగవద్గీ శ్లోకాలను చదివారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు కౌన్సిలర్ తంగళ్లపల్లి శ్రీవాణీరవికుమార్, లక్ష్మీ, పచ్చల హేమలత, కమిషనర్ నాగిరెడ్డి, రవీందర్, రాఘవేందర్, భాను, ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు తదిరతులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి

భువనగిరిటౌన్ : నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని డీహెచ్ కార్యాలయం ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాకు ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఉద్యోగులు తరలివెళ్లారు. కార్యక్రమంలో కాంట్రాక్టు, కామ్రాన్, దుర్గ, వినోద్, మధు, శ్రీదేవి, శిరీష, రమేష్, శ్రీనివాస్, సరిత, సౌజన్య, గణేష్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు


పార్టీలో చేరినవారితో గూడూరు నారాయణ రెడ్డి

బీబీనగర్: మండలంలోని జియాపల్లి తండాకు చెందిన 20మంది యువకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి సమక్షంలో మంగళవారం ఆ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో చింటునాయక్, ప్రేమ్‌సాగర్, రాజు నాయక్, మహేష్‌నాయక్, శివకుమార్, ప్రకాశ్ నాయక్, లోకేష్, నర్సింహ నాయక్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

తుర్కపల్లి : మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు బోయిన నర్సింహులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పరామర్శించి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా టీపీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి రూ. 10 వేలు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య రూ. 3 వేలు, 50 కిలోల బియ్యం, బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ రూ.5వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన రంగ బాలయ్య గౌడ్ ఇటీవల మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీనాయకుడు పంజాల రామాంజనేయులుగౌడ్ సహకారంతో రూ.10వేల ఆర్థికసాయాన్ని మంగళవారం కాంగ్రెస్ నాయకుడు పక్కీరు నర్సిరెడ్డి అందజేశారు.

వలిగొండ : మండలకేంద్రానికి చెందిన మేకల శ్రీధర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మండలంలోని టేకులసోమారం కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త చేగూరి మల్లేశం మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అజయ్, పరమేష్, వెంకటేష్ ,అమర్, స్వామి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన పలువురుకి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం ఎంపీపీ తాండ్ర అమరావతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మెంబర్, ఎం.డి.ఖలీల్, కోలుకొండ రాములు, సర్పంచ్ మలిపెద్ది మాదవి, మాధవ రెడ్డి పాల్గొన్నారు.

అర్హులకే సంక్షేమ పథకాలు ఇవ్వాలి

మోత్కూరు : అర్హులకే సంక్షేమ పథకాలు ఇవ్వాలని కోరుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాంబాబు, మండల అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగేశ్వరరావు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

అడ్డగూడూరు : మండల పరిధిలోని కోటమర్రి, చిర్రగూడూరు గ్రామాల్లో మంగళవారం ఎస్‌ఐ నాగారాజు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాకారుల బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీలోని గాంధీ విగ్రహం వెనుక రోడ్డు వెడల్పులో భాగంగా కూల్చిన భవనానికి మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా పాత కట్టడం కంటే రెండు ఫీట్ల మేర ముందుకు జరిగి నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని, తక్షణమే చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కోరుతూ మంగళవారం లోకాయుక్తకు ఈ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాదుదారుడు గంధం శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కొనసాగుతున్న సమ్మె

భువనగిరిటౌన్ : సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట కూర్చుని నిరసన ప్రదర్శన చేపట్టారు. సమ్మెకు పలు సంఘాల నాయకులు హాజరై సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.